




మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, 4న జరిగే బహిరంగ సభను లక్షలాది మంది పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం పోట్లూరు గ్రామంలో జరిగిన అంగన్‌వాడీల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీలకు నీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. సిఐటియు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య, అంగన్వాడీ లీడర్లు, పర్రే తిరుపతమ్మ, కష్ణకుమారి, చేవూరి వరలక్ష్మి, కొమరగిరి సునీత, ఆదిలక్ష్మి, సుమతి, అమీర్ ఉన్నిసా, రమాదేవి, పద్మశ్రీ ఈశ్వరమ్మ, భారతి, ఝాన్సీ, డి శివ లీల, మాదాల మాధవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు

నెల్లూరు జిల్లాలోనే గూడూరు..!

- మూడు మండలాలు ఇక్కడే..
- అధికారులకు సిఎం సూచన
- నేడు మరోసారి ఉన్నత సమావేశం
- 29న కేబినెట్ సమావేశం
- 31 తుది నోటిఫికేషన్

నెల్లూరు జిల్లాలోనే గూడూరు నియోజకవర్గం ఉండనుంది. రాపూరు, కలువాయి. సైదాపురం మండలాలు నెల్లూరు జిల్లాలోనే కొన సాగనున్నాయి.ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. శనివారం క్యాంపు కార్యాలయంలోఆయన ఉన్నతాధికారులు, మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాపితంగా 927 అభ్యం తరాలు రాగా, వాటిపై సుధీర్ఘ చర్చలు జరిపినట్లు తెలిసింది. నేడు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. జిఐడి, రెవెన్యూ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు. 29న ఉదయం 10 గంటలకు రాష్ట్ర కేబినెట్ ముందుకు ఈ విషయం రానుంది. ఈనెల 31న తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజల పోరాటం ఫలించింది. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని నెల రోజులుగా గూడూరు కేంద్రంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారు. ఈ విషయంపై అధికార టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాశారు. స్థానిక ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్ తన పదవికి రాజీనామా చేస్తానని తేల్చిచెప్పారు. వైసిపి నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబ ునాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా..వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.నేడు జిఐడి, రెవెన్యూ అధికారులతో మరోసారి సిఎం భేటి కానున్నారు. 29 ఉదయం జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చింనున్నారు. 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.



గూడూరులో విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం (ఫైల్)

నెల్లూరులో గూడూరు, మూడు మండలాలు..!

గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. కలువాయి, రాపూరు, సైదాపురం కూడా నెల్లూరులోనే ఉంచాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. గూడూరు డివిజన్‌లో గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు నెల్లూరులో కలవనున్నాయి. ప్రాథమిక నోటిఫికేషన్‌లో భాగంగా కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు.. కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు చేశారు. ఈ మార్పుచేర్పుల తర్వాత డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సిఎం సమీక్షలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, వెలగపూడి అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాది .కారులు పాల్గొన్నారు.

ఇది ప్రజా విజయం...!

గూడూరు నియోజ వర్గాన్ని నెల్లూరులో కలుపుతామని చంద్రబాబు నాయుడు, లోకేష్ హామీ ఇచ్చినా, కొన్ని రాజకీయ కారణాలతో గూడూరును తిరుపతి జిల్లాలోనే ఉంచాలని తొలుత నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై స్థానిక ప్రజా ప్రతి నిధులతోపాటు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. గత నెల 27 నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. రాస్తారోకో, ప్రదర్శనలు, బంద్ , నిరాహారదీక్షలు ఇలా అనేక రూపాల్లో ఆందోళనలు జరిగాయి. కలువాయి, రాపూరు, సైదాపురం ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. అధికారపార్టీ నేతులు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడకపోయినా, ప్రజా పోరాటంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది.

ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటుతో

ప్రజలకు.. పర్యావరణానికి ముప్పు..!

రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల ఆందోళన



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా ప్రయోజనం..పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాల్సిన అవసరముందని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం "ప్రజారోగ్య పరిరక్షణకు ఇథనాల్ ఫ్యాక్టరీలను వ్యతిరేకించండి.. కాలుష్య భూతం నుంచి ప్రజలను కాపాడండి" అన్న నినాదంతో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ), సిపిఐ (ఎంఎల్), ఎస్‌యుసిఐ, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇథనాల్ పరిశ్రమలు వెలువరిచే కాలుష్యం వల్ల తాము అనారోగ్యానికి గురవుతామని ప్రజలు ప్రతిఘటిస్తే అక్కడి ప్రభుత్వాలు ఆ పరిశ్రమల ఏర్పాటును విరమించుకున్నాయన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన కూటమి ప్రభుత్వం జిల్లాలోని రాచర్లపాడు ప్రాంతంలో మూడు ఇథనాల పరిశ్రమలు స్థాపించేందుకు నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ పరిశ్రమల చుట్టు పక్కల ఉన్న ప్రజలు కేన్సర్, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదముందన్నారు. అల్లూరు ప్రాంతంలో వ్యవసాయం కనుమరుగవుతుందని, ఆహారం కొరత ఏర్పడుతుందని ఆందోళన వెలిబుచ్చారు. క్రిష్ణాపట్నం పోర్టు ఏర్పడితే జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారం లభిస్తుందని రైతులు భూములను అందజేశారని, అయితే నేడు పోర్టు పరిసర ప్రాంతాలల్లో కేన్సర్‌తో భాదపడే వారి సంఖ్య పెరిగిపోయిందన్నారు. పంట దిగుబడి గణణీయంగా తగ్గిపోయిం దన్నారు. ఇథనాల్ పరిశ్రమ విడుదల చేసే కాలుష్యం వల్ల మరింత ప్రమాద ముంద న్నారు. పర్యావరణ పరిరక్షణ వేదిక పేరుతో గ్రామాల్లో పర్యటిస్తూ రాబోవు ప్రమాదాన్ని వివరించి ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. రచర్లపాడు గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ స్థాపించాలనుకుంటుంటే ప్రజలు విత్తనాల పరిశ్రమ అన్న భ్రమలో ఉన్నారన్నారు. వాస్తవ పరిస్థితుల ఆయా గ్రామ గ్రామాల ప్రజలకు వివరించి చైతన్యపరచాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందనాన్రు. పార్టీలు,ప్రజలు కలిసి 30న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్ర మంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాల్సిన అవసరముందన్నారు.

సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందని, ఈ పరిశ్రమ స్థాపన వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతారన్నారు కమ్యూనిస్టు పార్టీలు పరిశ్రమల స్థాపనకు ఎప్పుడూ వ్యతిరేకం కదని.. అభివృద్ధికి వ్యతిరేకం కాదని, వాటిపేరుతో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసి ప్రజలకు నష్టం చేస్తే సహించేది లేదన్నారు. పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక కన్వీనర్ జాషువ మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమలు ప్రమాదకరమన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపకుండా , రాష్ట్ర స్థాయి సంస్థలు పరిశీలించాయని, ఇది సరికాదన్నారు. కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అనుమతి లేదన్నారు. సిపిఐ (న్యూ డెమోక్రసీ) నాయకులు రాంబాబు మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ వల్ల నీరు కలుషితం అవుతుందని, వ్యవసాయానికి వినియోగించే నీటిని ఈ పరిశ్రమలకు వాడటం వల్ల నీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు లక్ష్మిరెడ్డి ఇథనాల్ పరిశ్రమ స్థాపన వల్ల నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించకపోగా ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ఎస్‌యుసిఐ నాయకులు బసవరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మెహన్‌రావు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, నాయకులు కత్తి శ్రీనివాసులు, ఓపిడిఆర్ నాయకులు శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, బి.పి నరసింహా, ఎస్‌కె రషీద్, పి.సూర్యనారాయణ,కటికాల వెంకటేశ్వర్లు,మహిళా నాయకురాలు శివకుమారి, ఎ. శ్రీనివాసులరెడ్డి, దయాకర్, టి.వి.వి. ప్రసాద్,షేక్ నజీర్,మూలం ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలపై చర్చ..

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలంలోని గ్రామ పంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివద్ధి పనులు ఎన్నో అధికారుల ఆదేశాల మేరకు నిర్మాణ పనులు చేసి త్వరితగతిన పూర్తిచేసి ఏళ్ల గడిచిపోతున్న ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదని మండలంలోని చేవూరు అమ్మవారిపాలెం పారకంటిపాడు పాజెర్ల కర్లపాలెం తదితర గ్రామ పంచాయతీల సర్పంచులు మలి బోయిన యానాదయ్య చాపల రమణయ్య కోలా కొండయ్య వెంకటేశ్వర్లు అధికారులపై ధ్వజమెత్తారు. గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పులి రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. పలువురు సమస్యలపై చర్చ పెట్టారని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు.

స్టీల్ ట్రేలు అందజేత

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మాలకొండలోని నరసింహ స్వామి క్షేత్రంలో యాత్రికులకు ఇచ్చే లడ్డు ప్రసాదాన్ని భద్రపరచుకునేందుకు స్టీల్ ట్రేలను ఉచితంగా అందజేశారు. విజయ వాడకు చెందిన చేబోలు బాబురావు ఆయన ధర్మపత్ని సుజాత కుమారుడు మణిదీప్, మధుసూదన్ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో శనివారం వీటిని ఆలయ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖరకు అందజేశారు. సుమారు 13 లక్షలు విలువ చేసే స్టీలు ట్రేలను అందజేయడం అభినందనీయమని డిప్యూటీ కమిషనర్ బాబురావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నేతలు

తెలుగుదేశం పార్టీలో చేరికలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. శనివారం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో చెరుకూరి మనోజ్ చౌదరి మిత్రబందంతో కలిసి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఆహ్వానించారు. పదిమందికి మేలు చేసేవిధంగా, ప్రజలకు ఉపయోగపడేవిధంగా పని చేయాలని, అందుకు స్థానిక శానసభ్యుడిగా తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. మంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కో క్లస్టర్ ఇంఛార్జ్ ఖాదర్ బాషా, కార్పొరేటర్ చేజర్ల మహేష్, 20వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు దారా మల్లి,21వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చాన్ భాష, టీడీపీ నాయకులు అన్నంగి రమణయ్య, పిచ్చి రెడ్డి, దిలీప్ రెడ్డి, పోతురాజు రవి, మాసా శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, చంటి పాల్గొన్నారు.

హెల్త్ సూపర్‌వైజర్లకు

ఉద్యోగోన్నతలు కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ అయిన హెల్త్ అసిస్టెంట్లకు హెల్త్ సూపర్‌వైజర్ పదోన్నతులు ఇవ్వాలని ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా కార్యదర్శి బి. కమల్ కిరణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హరినాథపురం ప్రైవేట్ భవనంలో ఎపి హంస జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సుధాకర్‌రావు మాట్లాడారు. 28 సంవత్సరాలుగా ఎఎన్‌ఎంలుగా కొనసాగుతున్న వారికి కూడా హెల్త్ సూపర్వైజర్‌గా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ ఉన్నతాధి కారులను కోరారు. ఇందిరా డెంటల్ హాస్పిటల్ ఉచిత సేవలు అందిస్తు న్నందుకు ఆ సంస్థ అధినేత డాక్టర్ వివేకానందరెడ్డిని ప్రత్యేకంగా అభి నందించారు. గౌరవ సల హాదారు అరవ పరిమళ, జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకష్ణ, సిటీ అధ్యక్షుడు ఎం.డి. గౌస్ బాషా, సిటీ కార్యదర్శి మంజరి, సిటీ వైస్ ప్రెసి డెంట్ లక్ష్మీకాంతమ్మ ఉన్నారు.

కౌలు రైతు సంఘంక్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరుజిల్లా కౌలు రైతు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జె.సి మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌలురైతుల సంఘం జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాలు, జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, సంఘం సీనియర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండవరపు శేషయ్య, గండవరపు బుజ్జయ్య ,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరువురు వెంకటరమణయ్య ,కుడుముల మోహన్ రావు ,పరిశీగాని లక్ష్మణ పాల్గొన్నారు.

ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది..

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

గూడూరు నియోజకవర్గంతో పాటు కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలు నెల్లూరులోనే ఉంచాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని, ఇచ్చిన మాట ప్రభుత్వం నిలబెట్టుకుందని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదములు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న చంద్రబాబు నాయుడికి, ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగిం చడంతో పాటు గూడూరు నియోజకవర్గాన్ని కూడా కలపాలనే కూటమి ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తున్నామన్నారు. ఈ నిర్ణయం గూడూరు ప్రజలు, ఎంఎల్‌ఎ సునీల్ కుమార్ తో పాటు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలందరిలోనూ ఆనందం నింపుతుందన్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను, వారి అభిప్రాయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవించినట్లయిందన్నారు. 2024 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చినట్టయిందన్నారు. వైసిపి పాలనలో జరిగిన అస్తవ్యస్త విభజనతో నెల్లూరు ప్రజలు శ్రీసిటీ, షార్, పులికాట్ సరస్సు, మేనకూరు సెజ్, వెంకటగిరి పోలేరమ్మ, సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవస్థానాలను కోల్పోయారన్నారు.


ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

'సింహపురి'లో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని పేడూరులోని సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం (సిబిఎస్) స్కూల్లో శనివారం అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విద్యా ప్రదర్శనలు అబ్బుర ్పరి చాయి. ఈ ప్రదర్శనలో విద్యార్థులు స్వయంగా ప్రయోగాత్మ కంగా తయారుచేసిన వివిధ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకొన్నాయి. రోబో పనిచేసే విధానం విశేషంగా ఆకట్టుకొంది. గత ఐదేళ్లుగా ఈ పాఠశాల విద్యలో, క్రీడల్లో రాణ ిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 500 మందికిపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల చైర్మన్ పి శివకుమార్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాల ఎడ్యుకేషన్ ఫెయిర్ గురించి వివరించారు. విద్యార్థులకు ప్రస్తుత పరిస్థి తులు భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు, శాస్త్ర పరిజ్ఞానంపై ఆయా పాఠ్యాంశాల ప్రాజెక్టుల ద్వారా రూప క ల్పన చేసినట్లు వివరించారు. రోబో పనిచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించినట్లు తెలిపారు. పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ విజయ వంతం చేయడం లో కషిచేసిన ఉపాధ్యాయ సిబ్బందికి విద్యార్థులకు చై ర్మన్ శివకుమార్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రత్యేకంగా అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లి దండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ ఛైర్మన్ శివ కుమార్

'కార్మిక ఉత్సవ్'.. ఉత్తేజ భరితం..

ప్రజాశక్తి - నెల్లూరు

ఉత్సాహం...ఉత్తేజం...ఎటూ చూసిన సిఐటియు ఆల్ ఇండియా మహాసభల సందడి... శనివారం రాత్రి నెల్లూరు నగరంలోని బొల్లినేని సెంటర్‌లో నిర్వహించిన శ్రామిక ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహసభల సందర్భంగా రెండో రోజులు కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 31నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం నగరంలో సిఐటియు 18వ జాతీయ మహాసభల సందర్భంగా కళాకారులు నిర్వహించిన ఉత్సవం ప్రజలను ఉర్రుతలూగించింది. సిఐటియు రూరల్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో రెండో రోజు శ్రామిక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రజానాట్యమండలి కళాకారులు, ఆలపించిన విప్లవగీతాలు ప్రేక్షకులను అలరించాయి. ఎర్రచీరలు ధరించిన మహిళల కోలాట నృత్యం ఉర్రూతలూగించింది. లయబద్ధంగా సాగిన కోలాటం ప్రేక్షకులు కనువిందు చేసింది. జిల్లాలో జరిగిన కార్మిక పోరాటాలు సాధించిన విజయాలపై సిఐటియు నాయకులు వివరించారు. సిఐటియు కార్మికులు నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కర్రసాము కార్మిక చైతన్యాన్ని మేల్కొలిపింది. సిఐటియు జిందాబాద్.. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. అంటూ నినదించారు. జయప్రదం చేయండి ఆల్ ఇండియా మహాసభలంటూ కార్యకర్తలు, నాయకులు నినదించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లుమాట్లాడుతూ పోరాడి సాధించుకున్నకార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం హరించి వేసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల మార్పు వలన పని గంటలు పెరగడంతో పాటు ,యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా పోతుందన్నారు. ఈ తరుణంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ ,సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, కె .పెంచల నరసయ్య 36 డివిజన్ శాఖ కార్యదర్శి నందిపాటి మాలకొండయ్య, కట్టా సతీష్ ,అజీజ్ ,దేశ మూర్తి, సునీల్ ,వజ్రమ్మ, నరసింహారెడ్డి ,శివాజీ, ఖాజావలి ,షాహినా బేగం ,శంషాద్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు


మహిళల కోలాట ప్రదర్శన



చిన్నారుల నృత్యం..

ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్ బిగించుకోవాలని, సూర్య ఘర్ యోజన గొప్ప పథకమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం సోలార్ విద్యుత్ యూనిట్లపై వెంకటాచలంలో ఆంధ్రా ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నిర్ణీత మొత్తంలో 10 శాతం చెల్లించి ఇళ్లపై సోలార్ యూనిట్ బిగించుకునే అవకాశం ఉందన్నారు. 2కేవీకి రూ.60 వేలు, 3 నుంచి 10 కేవీ వరకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తోందన్నారు. ఆంధ్రా ఎంటర్ ప్రైజెస్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కూడా ముందుకొచ్చిందన్నారు. కంపెనీ ప్రతినిధులు ఇక్కడే ఉండి సర్వీసింగ్ కూడా అందిస్తామని చెబుతున్నారు...ప్రజలు ఆలోచించి సోలార్ యూనిట్లు బిగించుకోవాలని కోరుతున్నారన్నారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీ దాచురి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో కందుకూరు మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమా వేశానికి దార్ల శేషమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ హెచ్ సునీల్ కుమార్, సిఐటియు కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సల్మా ,జి రమేష్, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఎ గౌస్ హాజరయ్యారు. అనంతరం 15 మందితో కందుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కమిటీ ఏర్పడింది. అధ్యక్షులు దార్ల శేషమ్మ ,కార్యదర్శి వడ్డెముక్కల రమణమ్మ ,కోశాధికారి ఎద్దు కొండమ్మ ను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ హెచ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన కమిటీని ఉద్దేశిస్తూ స్థానికంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు కమిటీ పని చేయాలని, మీకు ఏ సమస్య వచ్చినా జిల్లా కమిటీ నుండి పూర్తి సహకారమిస్తామన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

పిఎంపిల కృషి అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా ఆరోగ్య చైతన్యంలో పిఎంపిలు చేస్తున్నటువంటి కషి అభినందనీయమని డిఎంహెచ్ఒ డాక్టర్ వి. సుజాత పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏనుగు సుందర రామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన 63వ పిఎంపి వ్యవస్థాపక దినోత్సవంలో జ్యోతి ప్రజల్వన చేసి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ వి.సుజాత మాట్లాడారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు ప్రాథమిక వైద్య సేవలే కాకుండా గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలతో మమేకమై ఎన్నో అంతు చిక్కని వ్యాధులను, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను వారికి వివరించి వారిలో అవగాహన పెంపొందించేందుకు పీఎంపీలు కషి అభినందనీయమన్నారు.జిల్లా లెప్రసీ నివారణాధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలీ ఆత్మీయ అతిథిగా విచ్చేసిన నారాయణ హాస్పిటల్ ఏజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహాదారు పి. రమాదేవి, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్. ప్రసాద్, యు. రాందాస్, యన్.మాలిని, పివి. రమణయ్య, ఓ. మస్తానయ్య, కే. వెంకటేశ్వర్లు, యు. శేఖర్, సి. సాయి మురళి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం వాటర్ ట్యాంకర్ తో ఉన్న ట్రాక్టర్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం మండలంలోని పోలినేనిపాలెం ఆంజ నేయస్వామి గుడి ఎదురుగా గ్రావెల్ రోడ్డులో జరిగింది. హైదరాబాద్ కు చెందిన కుటుంబం మాలకొండ దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.కారు మాలకొండ వైపు నుంచి కందుకూరు వైపు వస్తుండగా కందుకూరు వైపు నుండి నీళ్ల ట్యాంకర్ తో వస్తున్న ట్రాక్టర్ పోలినేనిపాలెం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ఉన్న గ్రావెల్ రోడ్డు వైపు మలుపు తిరిగింది. ఆ సమయంలో వేగంగా వస్తున్న కారు ట్రాక్టర్ ట్యాంకర్‌ను ఢీ కొంది. ట్రాక్టర్ ఇంజిన్ పల్టీ కొట్టీ పక్కకు పడిపోయింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ కు చెందిన భార్యా భర్తలు, బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ ట్యాంకర్ నడుపుతున్న వ్యక్తి జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ మలుపు తిరిగే సమయంలోఎలాంటి సూచిక లేకుండా ఒక్కసారిగా మలుపు తిరగడంతో ప్రమాదం జరిగిందని కారులో ప్రయాణిస్తున్న వారు ఆరోపించారు. కారు వేగాన్ని నియంత్రించడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లయింది.

పెన్నవర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



[illegible]

పంటలు పరిశీలన

[illegible]


వాటర్‌ప్లాంట్‌ను పునఃప్రారంభించాలి

[illegible]

డిప్యూటీ డిఇఒ ఆకస్మిక తనిఖీ

[illegible]

గ్రామసభ నిర్వహణపై అవగాహన



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట-1 సచివాలయంలో మండల డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ అజీజ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ జనవరి 2న రెవెన్యూ సమస్యలపై అనుముసముద్రంపేట, శ్రీ కొలను, జమ్మవరం గ్రామపంచాయతీ పరిధిలోని కాకర్లపాడు, గుంపర్లపాడు గ్రామపంచాయతీ, అదేవిధంగా పొనుగోడు గ్రామపంచాయతీలో రీసర్వేపై గ్రామసభ నిర్వహిస్తున్నట్లు పత్రికాముఖంగా తెలియజేశారు. అనంతరం ఎఎస్‌పేట సచివాలయం నుంచి స్థానిక గండువారిపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, రేషన్‌షాప్ డీలర్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల వారి ఆధ్వర్యంలో వింజమూరు సిహెచ్ వైద్య సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో యువత ముందుకొచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. యువకుల ఉత్సాహంగా రక్తం ఇవ్వడానికి సిద్ధపడ్డారు. అనంతరం వింజమూరు సిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ యువకులు ప్రజలు ముందుకు వచ్చి ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని ఎక్కువమంది రక్తం ఇచ్చేదానికి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు, వింజమూరు వైద్యశాలల సిబ్బంది టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆర్‌డిఒ బి.పావని శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎపిటిఎఫ్ ఆత్మకూరు డివిజన్ శాఖ వారు ఉపాధ్యాయులకు, పాఠశాలకు అవసరమైన వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు, మధ్యాహ్న భోజనం మెనూ, సిఎల్ బుక్, పాకెట్ బుక్‌లను ఆర్‌డిఒ, ఫెడరేషన్ బాధ్యులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ బి.పావని మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో విద్యాపరంగా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు వెంగయ్య, రామసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు తిరుపతిరెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అయ్యన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



న్యాయవాదిగా కరవది భాస్కర్

ప్రజాశక్తి-కావలి : న్యాయవాదిగా కావలికి చెందిన కరవది భాస్కర్ మూడు సంవత్సరాలు కోర్సు పూర్తి చేసి శనివారం అమరావతిలోని హైకోర్టులో "ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" నుంచి ప్రొవిజినల్ ఆఫ్ ఎన్‌రోల్‌మెంట్ యాజ్ అడ్వకేట్‌గా ప్రమాణం చేసి సర్టిఫికెట్ అందుకున్నారు. ఆయన గతంలో కావలిలో పిడిఎస్‌యులో విద్యార్థి సంఘ నాయకుడుగా, సిపిఎంఎల్ పార్టీ నేతగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేసిన నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. పేదల సమస్యలపై స్పందించే భాస్కర్ న్యాయవాది వృత్తిలోకి రావడంపై ఆయన స్నేహితులు, సన్నిహితులు, హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

'సంయుక్త' విద్యార్థుల గిన్నిస్ రికార్డ్



ప్రజాశక్తి-కావలి : హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళా వైభవం 2 పేరుపై 6వేలకు పైగా కూచిపూడి కళాకారులతో బృంద నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ బృంద నృత్య ప్రదర్శన గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ బృంద నృత్య ప్రదర్శనలతో కావలి పట్టణం క్రిస్టియన్‌పేట మొదటి లైన్‌లో కొనసాగుతున్న సంయుక్త నృత్య కళానిలయం నుంచి నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆమె శిష్యులు జి.ఖ్యాతి, పామూరు.మోక్తిక సాయిశ్రీ, పామూరు.సుగాత్రికసాయిశ్రీ, సి.హెచ్.శివతనుశ్రీ, ఈతముక్కల. క్రిష్ణప్రియ, యు.తన్విక, పి.హన్విక, పి.రుత్విక, డి నేహాంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి కళా వైభవం 2 బృంద నాట్యంలో తమ విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారని తెలిపారు. ఈ బృంద నృత్య ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం, అందులో తమ విద్యార్థుల పేర్లు నమోదు కావడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. తమకు ఈ చక్కని అవకాశాన్ని కల్పించిన భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అంతరించి పోతున్న కళలను నేర్పిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పిల్లల తండ్రులు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, సుభద్ర, డాక్టర్ పి.నరేంద్ర, డాక్టర్ పి.రమ్య దీపిక, సురేంద్ర, నిర్మల, సరస్వతి, మోన, పామూరు మంజు, సామ్రాజ్యం పాల్గొన్నారు.

విత్తన పరిశ్రమలతో పర్యావరణానికి ముప్పు

- ప్రభుత్వ చర్యలపై సిపిఎం మండిపాటు

ప్రజాశక్తి-కొడవలూరు

ఇఫ్కో కిసాన్ సెజ్‌లోకి వస్తున్న ఎత్తున పరిశ్రమలు ద్వారా పర్యావరణానికి ముప్పు అని వాటిని అడ్డుకోవడానికి తీవ్ర ఆందోళనలను చేపట్టడానికి వెనుకాడబోమని సిపిఎం సీనియర్ నాయకుడు గోనె దయాకర్ తెలియజేశారు. ఆయన శనివారం నార్త్ రాజుపాలెంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో ఇఫ్కో కిసాన్ సెజ్ ఏర్పాటు చేసి 2700 ఎకరాల భూమిలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారని, అది ఆచరణలోకి రాలేద న్నారు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం వారి వారసుల కోసం విషపూరితమైన పరిశ్రమలను నెలకొల్పేం దుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. కిసాన్ సెజ్ భూములకు సోమశిల జలాశయం నుండి రెండున్నర టిఎంసిల నీటిని కేటాయించార న్నారు. ఈ పరిశ్రమలు స్థాపిస్తే పరిశ్రమల నుండి వెలువడే పొల్యూషన్ వాటర్ ద్వారా పంట కాలువలు కలుషితమై చుట్టుపక్కల ఉన్న మండలాల్లోని వ్యవసాయ భూములు దెబ్బ తింటాయన్నారు. ఈ పరిశ్రమల వల్ల నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలు పెద్దగా లేవన్నారు. పరిశ్రమల స్థాపన కోసం ప్రజాభిప్రాయ స్వీకరణ కోసం పోలీసు యంత్రాంగం పనిచేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.



మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు గోనె దయాకర్

ప్రజా జీవనానికి ముప్పు ఉందని పోలీసు అధికారులు కూడా మనుషులేనని వాటివల్ల వారికి కూడా ఇబ్బంది కలుగుతుందని గమనించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే వారు తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లాలోని రేగడి చెలిక గ్రామంలోకి వస్తున్న ఈ విత్తున పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహ, సిఐటియు మండల అధ్యక్షులు నున్నం సురేష్, సిపిఎం నాయకులు విడవలూరు దేవదానం పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

రేగడి చెలిక వద్ద ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఏర్పాటు చేయబోతున్న ఇథనాల్ ఫ్యాక్టరీల వల్ల కాలుష్యం బూతం నుండి ప్రజలను కాపాడండి అని రేగడిచెలిక, రాచర్లపాడు గ్రామాల్లో తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాభిప్రాయం సేకరణకు ప్రజలందరూ వచ్చి విష కాలుష్యంలో నింపే ఈ ఫ్యాక్టరీ మాకు వద్దు అని అర్జీల రూపంలో ఇవ్వాలని ప్రచారం చేశారు. ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పార్టీ సీనియర్ నాయకులు గోనె దయాకర్, జిల్లా కమిటీ సభ్యులు తిరకాల దయాకర్, మండల



కార్యదర్శి మహబూబ్ బాషా, యల్లాయపాలెం శాఖ కార్యదర్శి పరశు రాం, నాయకులు భూలోకం కాంతారావు, పరశురాం, బాలకృష్ణ, చిట్టిబాబు, మర్లపాటి నరసింహ, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న తటవర్తి రమేష్

ఎంఎల్ఎ కృష్ణారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధిగా నియమితులైన తటవర్తి రమేష్ శనివారం కావలి పట్టణంలోని ఎంఎల్ఎను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ తటవర్తి రమేష్‌కు అప్పగించిన బాధ్యత ఎంతో కీలకమని, పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజలతో నిరంతరం మమేకమై, పార్టీ ఆశయాలను స్పష్టంగా ప్రజలకు చేర వేయాలని సూచించారు. సామాజిక వర్గాల అభివృద్ధికి, సాంస్కృతిక కార్యక్రమాలకు టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. తటవర్తి రమేష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌బాబు, ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి నాయకత్వంలో టిడిపి విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్యవైశ్యులకు సంబంధించిన 'కలం కౌంటర్ - 2026' నూతన క్యాలెండర్‌ను ఎంఎల్ఎ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘనాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తటవర్తి రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

టెలికాం వినియోగదారులకు అవగాహన



ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో శనివారం టెలికాం వినియోగ దారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎజి మెంబర్ శారద మాట్లాడుతూ టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ ముఖ్య ఉద్దేశమన్నారు. టెలికాం సేవలో వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం కోసం టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వం 1997లో ట్రాయ్ ఏర్పాటు చేసినట్లు, వివిధ టెలికాం సేవల నాణ్యత ప్రమాణాలతో రూపొందించి వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి వినియోగదారుల ప్రయోజనాలను హక్కులను కాపాడటానికి ట్రాయ్ కృషి చేస్తుందని తెలియజేశారు. ట్రాయ్ మై స్పీడ్ కాల్ యాప్ రూపొందించారని దాని ద్వారా నెట్వర్క్ ఎంత స్పీడ్‌గా ఉందో మనం తెలుసుకోవచ్చున్నారు. అలాగే అనుచిత కాల్స్ వస్తే వినియోగదారులకు అంతరాయం ఏర్పడుతుంటే స్టార్ 1909 కాల్ చేసి అనుచిత కాల్స్‌ను ఆప వచ్చున్నారు. ఎటిఎంల దగ్గర డబ్బులు డ్రా చేసేటప్పుడు పక్క వారికి పిన్ నెంబర్ తెలియజేయకూడదని, అలాగే డబ్బు తీసుకున్న తర్వాత కచ్చితంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. బిఎస్ఎన్ఎల్ జెటిఒ సురేష్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను గురించి వినియోగదారులకు తెలియజేశారు. నెట్‌వర్క్ సమస్యలు గురించి కూడా వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సైబర్ క్రైమ్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితులలోనూ ఎపికే ఫిల్ వాట్సాప్‌లలో వస్తే దాన్ని ఓపెన్ చేయకూడదన్నారు. వినియోగదారుల కోసం ట్రాయ్ వారు రూపొందించిన మెటీరియల్స్ అందరికీ అందజేశారు. ఈ సదస్సులో స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు గౌస్నిసా బేగం, గ్రామ సమైక్య మహిళలు వెలుగు ఎపిఎం బుజ్జమ్మ, సిడిపిఒ పద్మావతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-కావలి

ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తేనే వాటికి శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారానికే 'ఇంటిం టికి ఎంఎల్ఎ - 'సమస్య మీది పరిష్కారం నాది' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. 40వ వార్డులో నిర్వహించిన ఎంఎల్ఎ, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రజలు అందించిన వినతులను అర్జీల రూపంలో స్వీకరించి, వాటికి సంబంధించిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమాని కి విచ్చేసిన ఎంఎల్ఎకు వార్డు నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ముస్లిం పెద్దలతో కలిసి దర్గాలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని కోట్ల రూపాయలతో వర్కులు జరుగుతున్నాయని, కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని ఎంఎల్ఎ తెలిపారు. 40వ వార్డులో రూ.65



40వ వార్డులో పర్యటిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

లక్షల అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కుట్టుబోయిన బ్రహ్మానందం జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, 40వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ హుస్సేన్, దర్గా ప్రెసిడెంట్ షేక్ అల్సర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, షేక్ అలహర్, జమ్మా శ్రీనివాసులు, మర్రిపోయిన సుధాకర్, పటాన్ కరిమునిషా, పటాన్ షకీలా, సయ్యద్ జుబేదా బేగం, సయ్యద్ ఆసిఫా, తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌జెడ్‌లో ఆక్రమణలపై కలెక్టర్‌కు నివేదిక

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ముత్తుకూరు

కృష్ణపట్నం గ్రామంలోని బకింగ్ హామ్ కెనాల్- బంగాళాఖాతం మధ్య కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జెడ్)లో చట్టానికి విరుద్ధంగా నిర్మాణం అయిన రొయ్యలు గుంటలు పనుల గురించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి అన్నారు. డిసెంబర్ 25న ప్రజాశక్తి దినపత్రికలో ప్రభుత్వ భూముల్లో ఆక్వాగుంతలు రాత్రి పగలు తేడా లేకుండా నిర్భయంగా పనులు అనే కథనం ప్రచురితం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ స్పందించింది. శనివారం మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్‌తో పాటు ఎడి చాంద్‌బాషా, తహశీల్దార్ స్వప్న, ఇతర అధికారులు సిఆర్‌జెడ్ భూభాగాన్ని పరిశీలించారు. సముద్ర గట్టుకు 100 మీటర్లు వెంబడే ఆక్వా సాగు గుంతలు ఏర్పాటు కావడాన్ని ప్రాథమికంగా గుర్తించారు. పూర్తిగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నందు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణ పనులను సమగ్రంగా చూశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను ఉల్లంఘన చేశారని అధికారులు గుర్తించారు. తమ శాఖలతో పాటు మిగిలిన శాఖల అధికారులతో



పరిశీలిస్తున్న జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి

చర్చించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని జాయింట్ డైరెక్టర్ తెలిపారు. తదుపరి తహశీల్దార్ స్వప్న రెవెన్యూ కార్యాలయంలో మాట్లాడారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌గా పిలవబడే ప్రాంతంలో అక్రమ గుంతలు నిర్మాణం జరిగిన మాట వాస్తవమే అన్నారు. లోతైన గుంటలతో ఇక్కడ పనులు జరిగి ఉన్నట్లు గుర్తించామని తహశీల్దార్ తెలిపారు. వ్యవసాయం, ఇరిగేషన్, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి, మెరైన్, నీటి వనరులు, తదితర శాఖల అధికారులతో చర్చించి సంపూర్ణమైన నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. భూమి కొలతల శాఖ అధికారుల తో పోలీసు బందోబస్తు మధ్య కోస్టల్ రెగ్యులేషన్ జోన్ హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 500మీటర్ల వరకు హద్దు ఏర్పాటు చేస్తామన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మరణించిన వారి కర్మకాండల నిమిత్తం రూ.60వేల నగదు దాతృత్వం చేశారు. శనివారం ఆత్మకూరు పట్టణం లో శ్రీ నిత్యన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి చేసిన దాతృత్వం ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.60 వేలు దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి బాధిత కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో



ఆర్థికసాయం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

తమలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరుపాలెం, హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు తమ కుటుంబ సభ్యులు మరణిస్తే రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖపట్టణంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4వ తేది వరకు సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకోని నగరంలోని ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో కళారూపాలతో సాంస్కృతిక ఉత్సవాలు 'నెల్లూరు శ్రామిక ఉత్సవ్-2025' పేరుతో శ్రామికుల ఉత్సవాలను నగరంలో, రూరల్ కమిటీ [illegible]

వీక్షణం

నాయకులు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గుజరాత్, రాజస్థాన్ ప్రాంతంలో ఇథనాల్ పరిశ్రమ వెలువరిచే కాలుష్యం వల్ల తాము అనారోగ్యానికి గురౌతామంటూ ప్రజలు ప్రతిఘటిస్తే అక్కడి ప్రభుత్వాలు తమ ఆలోచన విరమించుకున్నాయన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన కూటమి ప్రభుత్వం రాచర్లపాడు ప్రాంతంలో అటువంటి మూడు పరిశ్రమలు స్థాపించేందుకు నిర్ణయం తీసుకోవడం దారుణమంటూ ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. 30వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల జిల్లాలో సంభవించిన మొంథా తుపాను ప్రభావిత గ్రామాల్లో గుర్తించిన 3520 కుటుంబాలకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన [illegible]

సిఐటియు మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కోవూరు

డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి ఎం.మోహన్‌రావు పిలుపునిచ్చారు. కోవూరులోని సీతాపోలయ్య భవనంలో శనివారం నిర్వహించిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనవరి 4వ తేదీన మహాసభల ముగింపు సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించ బోతున్నందున కార్మికులు, ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను తిరిగి అమలు చేయాలని, ఉపాధి



మాట్లాడుతున్న ఎం.మోహన్‌రావు

హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, జీవన్ జ్యోతి వంటి పథకాలకు బదులు కార్మికుల ఆర్థిక భద్రతకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జయ్య, హరి, సుబ్బారావు, సురేష్ బాబు, పెద్దబ్బాయి, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కావలిలో స్వచ్ఛతకు శ్రీకారం

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ప్రచార రథాన్ని కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణంలోని 40వ వార్డులో శనివారం ప్రారంభించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ప్రచార రథానికి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్యం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత తీసుకోవాలని, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ స్వచ్ఛ ప్రచార రథం లక్ష్యమని తెలిపారు. స్వచ్ఛ ప్రచార రథం ద్వారా చెత్త వేర్పాటు, తడి - పొడి చెత్త నిర్వహణ, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అధికారులు వివరించారు. ప్రతి



ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

వార్డులో ఈ ప్రచార రథం తిరుగుతూ స్వచ్ఛత సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని తెలిపారు. కావలి పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎంఎల్ఎ తెలిపారు. మున్సిపాలిటీ చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోండి..

- సిఐ సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సుధాకర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. [illegible]

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

[illegible]

జాతీయ సదస్సులో గండికోట ప్రసంగం



[illegible]

ఎరువులు పంపిణీ

[illegible]

జనరల్ నోటీసు

[illegible]